# ప్రసన్నవదనం

ముళ్ళపూడి సర్వేశ్వరరావు

రైలు నిండుచూలాలులా ప్రాకిపోతోంది, చల్ల వాయువులు మెల్లగా వీచుతూ మత్తును కలిగించుచున్నాయి. ఆకాశముపై మబ్బులు లేకపోవటముచే చల్లని కాంతులను ప్రసరిస్తూ పూర్ణబింబముతో చంద్రుడు తారలతోదోబూచులాడుచుండెను. చిన్నచిన్న స్టేషనులలో రైలాగుచు కూతకూసి మరల తనపని తాను సాగిస్తోంది. రామారావు ఒక్కడు ఆపెట్టెలో కూర్చుండి ప్రకృతిశోభను తిలకిస్తూ శరీరమునకొక విధమైన మత్తును కలిగించుచున్న ఆ చల్లని మలయమారుతమును పీలుస్తూ కిటికీగుండా ఆకాశములో ప్రకాశిస్తున్న చంద్రునివంక తదేకదృష్టితో చూస్తూ ఆనందముతో యీల వేస్తున్నాడు.

తనపని తాను విద్యుక్తముగా నెరవేర్చుచున్నదో యనునట్లు రైలొక స్టేషనులో ఆగుటయే తడవుగ రామారావుయున్న పెట్టెలోనికి ఆరువది వత్సరముల ప్రాయముగల యొక ముసలాయన ఆయన వెంబడినే యొక పదునారు వత్సరములు వయస్సుగల జవరాలు వచ్చిరి. ఆమెను చూచుసరికి రామారావు కళ్లు జిగేలుమన్నాయి. పరిపూర్ణయౌవనముతో మిలమిలలాడుచు, పూర్ణచంద్రునికూడా ధిక్కరించు గుండ్రని అందమైన ముఖముతోను, అప్సరసలను గూడ అందమున తలదన్నినటువంటి సౌందర్యముతో యుండెను. రామారావింతకుముందెందరినో చూచియుండెను, కాని యీమె అందమునకు వారు సాటిరారు. మొదటి పెట్టెలోనికి వారెక్కినప్పుడే రామారావు ఆమె వంకచూచెను. ఆమెకూడ అప్రయత్నముగ యితనివైపు చూచుసరికి యిరువురి చూపులు కలుసుకొన్నాయి. ఆమె చూపులోనే యేదో మంత్రశక్తి అతనిని నిర్జీవమును చేసినది. ఎదురుగా ఆమె ముసలాయన ప్రక్కన కూర్చుండగా రామారావామె సౌందర్యమునకు ముగ్ధుడై క్రీగంట చూస్తూనే యుండెను. పాపమా ముసలాయన నిద్రాదేవికి లొంగి ఆ బల్లమీదనే నడుమువాల్చి కునుకుచుండెను.

మెల్లిగా రైలు మైదానములమీదనుండి పోవునప్పుడు వీచుచున్న చల్లని వాయువులు రామారావు మనస్సును కలతపెట్టుచుండెను. పండువెన్నెలలో మిట్టలమీదనుండివచ్చు ఆ చల్లనిగాలు లాతని హృదయము నారాటపరచుచుంటే యెదురుగా కూర్చొనియున్న ఆమె ఆ పిల్లవాయువులకు చెదిరుచున్న ముంగురులను సరిచేసుకుంటూ ఆ వెన్నెలలో పాముకుబుసమువలె తళతళ మెరయుచు చిరునవ్వుతో అతనివైపు క్రీగంట చూస్తోంది. రామారావు మనస్సులో యెలాగైనా ఆమెతో వాట్లాడితీరవలెనన్న కోరిక రేకెత్తెను.

"ఆ పండుకున్న ముసలాయన మీ తండ్రిగారేనా?" అని మెల్లగా ఆమెను ప్రశ్నించగా ఆమె 'ఔ'నన్నట్లు చిరునవ్వుతో తలయూపి యూరకుండెను.

అంతటితో యూరుకోక "మీ రెంతవరకు వెళ్ళుచున్నార"ని మరల రామారావు ప్రశ్నించెను.

"ఉర్లాంవరకు" ముక్తసరిగా సమాధానము చెప్పి మునుపటివలె చిరునవ్వుతో నవ్వెను.

"ఉర్లాంలో మీ బంధువుల లున్నారా?"

"అవును. మా మేనమామగారింటికి."

"మీ మేనమామ యెక్కడ పని చేస్తున్నారు?"

"ఉర్లాందగ్గర వాళ్ళది పల్లెటూరు. వ్యవసాయం చేసుకుంటున్నారు."

ఇంతలో ఆ ముసలాయన తృప్తిపడి నిద్ర నుండి లేచి రామారావు సాగాదిగా యొకమారు పరిశీలించి యీసారి కాళ్ళు నిడివిగా చాచి ఆ బల్లపై పండుకొనెను.

"పాప మాయన పడుకున్నారు. మీకు కూర్చోడానికి యిబ్బందిగాయుంటే యిక్కడ కూర్చోండి పరవాలేదు" అని తన బల్లపై రామారావు ఆమెను కూర్చోమన్నాడు. ఆమె మాట్లాడకుండా చిరునవ్వుతో వచ్చి కూర్చొనెను. ఆముసలాయన యీ ప్రపంచముతో తన కేమీ సంబంధము లేనట్లుగా హాయిగా గుండెలపై చేతులు వేసుకొని నిద్రించుచుండెను.

ప్రక్కను కూర్చునియున్న ఆమెవైపు చూచునప్పుడల్లా ఆమె పెదవులవెంబడి వచ్చు చిరునవ్వు రామారావు హృదయమును అల్లకల్లోల పరచుచుండెను.

కాని ఆ అమ్మాయి పక్కనికూర్చుని నవ్వుముఖంతో చిరపరిచితురాలివలె చనువు తీసుకొని అతనిని అనేకమైన ప్రశ్నలువేసి తియ్యనిమాటలు చెప్పి ప్రయాణకాల మంతయు హాయిని గొల్పినది. స్టేషను వెంబడిని స్టేషను వెనక్కి వెళ్లుతూ రైలు ముందుకు సాగిపోతున్నా వాడికి ఆ అమ్మాయి నవ్వుమొహము, తీయనిమాటలు తప్ప వేరు చైతన్యములేక సుఖప్రదముగ ప్రయాణము సాగించెను.

వాల్తేరు స్టేషనువద్ద రైలు దీర్ఘకాలము ఆగి నప్పుడు వాడు తనకు ఆమెకుకూడ ఫలహారములు పళ్లు, టీ కాని చాల డబ్బుకూడ వ్యవపరచెను. ఆమె కేవలము అర్ధాంగికన్న చనువుతో తిని అతనిని సంతృప్తిపరచెను.

రైలు చిన్న చిన్న స్టేషనులవద్ద ఆగుచు వెన్నెలలో మహావేగమున పోవుచుండెను. వాడు పక్కనున్న అమ్మాయి మందహాసములోకి లీనమై పోయి, సంభాషణా చమత్కృతికి మహదానంద భరితుడగుచు నుండగా రైలు ఆగి "ఉర్లాం ఉర్లాం" అని పోర్టర్లు కేకలు వినిపించెను. ముసలివాడు దిగ్గనలేచి, ఆ అమ్మాయిని తొందరపెట్టి సామాను దించుకొని గబగబ వెళ్ళిపోయెను అమ్మాయి. నవ్వుతూ ఆఖరిసారి అతనికి ప్రసన్న వదనముతో శలవు తీసుకొని వెళ్ళిపోయెను.

వారు విడలిన కొలదికాలమునకు జేబులో చెయ్యిపెట్టుసరికి పర్సు లేదు! ఆశ్చర్యంతో జేబంతయు వెదుకగా యొక్క టిక్కెట్టు మాత్రమే దొరకెను. 'పర్సులో పెట్టిన టిక్కెట్టు జేబులోనికెలాగు వచ్చెనా' యని ఆలోచించుచుండ ఆఅమ్మాయి చిరునవ్వు అతని కండ్లయెదుట కట్టెను నాటూపాతిక రూపాయల పర్సు పోయినను చిరునవ్వు మొహము అతనిని వెక్కిరించక ఆనందపర్చుచు కన్పడెను.

డబ్బుపోయి చాలకాలము ఆలోటు తీరక బాధపడుతున్నను ఆ అమ్మాయి ప్రసన్నవదనము ఎంత వెక్కిరింపుగా ఉన్నను ప్రసన్నముగానే జ్ఞాపకమునకు వచ్చుచుండెను

రాము : నా ఉద్దేశం 'ఎంగ్ ఆర్టిస్టు' అంటే బావుంటుందేమో !

మో : ఏదిరా - నీ ఆర్టు కసారి చూపించు-

రావు : 'నవ్యాంధ్ర కళాపరిషత్' - ఈ పేరు ఎలా ఉంటుంది ?

సత్య : పరిషత్ అంటే యెకాడెమీ - మనం అంత పెద్ద ఎత్తులకు పోవద్దు -

రావు : 'ఆంధ్రా లిల్లీపుట్స్' అంటే !

మో : 'లిల్లీపుట్స్' అంటే ఏమిటిరా !

రావు : మరుగుజ్జు -

మో : అచ్చమైన తెలుగులో 'తెలుగుమరుగుజ్జులు' ఆహా ! ఎంత అందంగావుందిరా పేరు! చదవేస్తే ఉన్నమతి పోయిందట నీబోటివాడికే. నీకు రోజురోజుకి తెలివితేటలు ఎక్కువవుతున్నాయంటే నమ్ము -

రావు : సీరియస్ వీడు నన్ను ఇన్సల్టు చేస్తున్నాడు - మిస్టర్ సత్యం ఐ ఎమ్ వెరి సారిటు ఇన్‌ఫామ్ యూ _

స : కోతులు లాగా కీచులాడుకోకండి, మన సంస్థను కళాకేంద్రం అంటే ఎలా ఉంటుంది?

అందరు : బావుంది చక్కటి పేరు.

సత్యం : "కళాకేంద్రం' ముందుకార్యక్రమం ఏమిటి?

రాము : నీవుదానికి అధ్యక్షుడివి నువ్వేనిర్ణయించి చెప్పరా.

స : ఒకనాటకం సెలక్టు చేసుకొని అదివేద్దాం ఊళ్లోఉన్న పెద్దలకు మచ్చుతునకగా చూపిద్దాం మనరాజుగారు 'ధనదాహం' అని ఒకనాటక వ్రాశారుట అది తీసుకుందాం.

మో. అందులో లేడీ కేరక్టరులెన్ని?

సత్య : ఏం ఎందుకు?

మో : నాటికలో సెక్సుఅప్పీలు ఉండాలిరా.

స : చూసేవాళ్లకంటే ముందునీకు కావాలిలాగుందిరా సెక్సు అప్పీలు

మో : ఒరేయీ నీయిష్టం ఈదెబ్బతో మన మౌత్ షట్.

కుమా : యీసందులో విశాలాక్షి అని ఓఅమ్మాయి ఉండాలిరా నాటకాలు వేస్తుందిట.

మో అదా! ఆపక్షి. యిదివరకు నేను స్టేజీ మీద చూశానురా. అపశ్రుతి పలకడంలో ఫస్టు. 'నాథా! ఎటులుంటివి ఎందుబోయిధివి! ఏలకి ఆడంబర బ్రదుకు! ఈ ఫక్కీలో నడుస్తుంది. వ్యవహార మంతాను

సత్యం: మొన్న 'వెంకటలక్షి' నాటకంలో వేసిందే "ఆంధ్ర ప్రభ జగత్త్రరక్షకుమారి"ఆవిడ్ని ఎంగేజ్ చేస్తే.

రాము: మొన్న నాటకంలో ఆవిడకు ఒకరోల్ ఉందట మూడో సీనులో స్టేజిమీది కొస్తుంది. 2 వ సీను జరుగుతుంటే ఇంకోస్తారు అవిడ్ని ఎక్కరించిందట ఆవేశంగా ఇంటికి చెక్కేసింది. ఎవరెంత బ్రతిమాలినా వినలేదు మొత్తానికి' నాటకం సొంత కవిత్వంమీద ఆడి. రసాభాస చేసుకుని' తన్నులుతినే పర్యంతం తెచ్చుకున్నాడు ఆకంట్రాక్టరుగారు,

కుమా : కొత్తగా ఎవరో "ఉదయజ్యోతి" అనే స్టారు వచ్చిందట మనలో ఎవరైనా చూశారా.

రావు : లంకలో "జగదాంబ" అని ఒకావిడ ఉంది. ఫైలు ఈ మధ్య బాగానేఉంది. ఆవిడ వని కొస్తుందేమో ప్రయత్నిస్తే.

సత్యం : బాగుందిగాని, వచ్చిన చిక్కేమిటంటే మనిషి రీచ్ కాదు ఎంత సీరియస్ సీను అయినా మోడ్యులేషను లేకుండా ఒకే విధంగా డైలాగు చెబుతుంది. మనం చెబుదామంటే, వినే ఘటంగాదు.

రాము . కృష్ణకుమారి అని ఓ ఆవిడఉంది ఆవిడైతే ఫర్వాలేదు,

రావు : ఆవిడ నాటకరంగంనించి ఆమాంతంగా విరమించింది.

రాము : ఈ ఉద్వాసనకు కారణం.

రావు : నాతో చెప్పిమానేసిందేరా వన్నడుగుతావ్.

సత్యం : చివరకు మనం నాటకం వేదామంటే లేడీ ఆర్టిస్టులకి కరువొచ్చింది మీకెవరికీ అభ్యం తరం లేకపోతే నేవేస్తాను.

మో : బాబోయ్! నీపక్కన హీరో వెయ్యడానికి మూడుగజాల మనిషిని అప్పనిస్తాను. వించి దిగుమతి చేయించి అప్పుడు ఆడవేషాలు వెయ్యి.

రాము : మీకంతా సువర్ణలత అని ఒకావిడ ఉంది తెలుసా?

మోహన్ : ఆవిడేనా మొన్న 'పరకాయం' నాటకంలో వేసింది.

రాము : అవును.

మో : ఆవిడ టోటలు వైశాల్య మెంతో తెలుసా.

రాము : ఏముట్రా నీ తలకాయ.

స : ఎందుకోయ్ ఇంతగొడవ శీసెయ్!

రాము : ఇదుగో! నల్లమందుసందులో 'విమల' అని ఓఅమ్మాయి ఉందట చాలా బాగాపాడు తుంది. ముఖాన అర్ధణాబిళ్ళ అంతమచ్చ కాని చక్కగా నటిస్తుంది. సర్దుకు పోగలమనే ధైర్యముంటే చూడండి!

స : ఉండనీయవోయ్! ఇవన్నీ విన్నతరువాత నేను సవివయంగా మనవి చేసుకునేదేమిటంటే మనం ఆదర్శంగా సంఘాన్ని నడుపదల్చుకున్నాం గాబట్టి లేడీ ఆర్టిస్టులను మనమే తయారు చెయ్యాలి.

మో : ఏరా! మట్టిబొమ్మలనుకున్నావా తయారుచెయ్యడానికి!

కు : మిష్టర్ సత్యం ఐ ఏయ్ సారీ టు ఇన్ఫామ్ యూ వీడు నన్ను ఇన్సల్టు చేస్తున్నాడు.

సత్యం ; ఏమిటోయ్! మీ ఇద్దరిగొడవ.

రాము ; ఊరుకోండోయ్.

సత్య : లేడీ క్యారెక్టరులసంగతి తర్వాత ఆలోచిద్దాం. ముందు మనమంతా పోర్షనులు చదివి సిద్ధంగా ఉంటే తేలిగ్గా వాళ్ళను కలుపుకోవచ్చు.

రాము : సరే! నీవునిబంధనావళి వగైరాలన్నీ తయారుచెయ్యి నెక్స్టుమీటింగులోమళ్ళీ డిస్కస్ చేద్దాం.

స : సభ్యులంతా రేపువచ్చి ఎవరి పోర్షన్లు వాళ్లు పట్టుకెళ్ళాలి. మనం నాటకం 10 రోజుల్లో వెయ్యాలి, ఇవ్వాళటకు ఈ మీటింగు సమాప్తం.

* * *

సత్యం : ఈరోజు సమావేశంలో మన సమాజం ఎంత ముందడుగు వేసిందీ - లోపాలింకా ఏముండి పోయినాయి! మన ఆర్థికపరిస్థితి మనని మళ్లీ ముందంజ వేయనిస్తుందా! వగైరా విషయాలు చర్చించాలి.

మో ; సరేగాని గురువుగారూ! మననాటకాని కెంత కలెక్షన్ వచ్చింది?

స ; 90 రూపాయలు

మో ; ఖర్చెంతయింది.

స ; 186.

రాము : మిగతాదెక్కడినుంచి వచ్చిందండీ ?

స : నాచేతిది కొంత, మిగతాది మనసభ్యులు కొంత సర్దారు

మో : అధ్యక్షులుగారూ ! ఇకనుండి నేనేమీ వేసుకోనండీ! మీ నాటకానికో దండం. మీ సమాజానికో దండం.

స : ఆగవోయ్! ఇప్పుడే ఇంత నిరుత్సాహపడితే కళాసేవ ఎలా చేస్తామోయ్!

మో : కళలోదే కలెక్షన్‌లోనూ! కలెక్షనులు లేకపోతే కళ ఎక్కడాలేదు,

స ; కలెక్షనులకోసం మనమేదైనా ఉపాయం ఆలోచించాలి. మనమిప్పుడే సంఘాన్ని రద్దుచేస్తే